



# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 07 మే 2025 పేజీలు : 04


# ప్రజా దర్బార్ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్




వినతులను స్వీకరిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృశ్యాలు

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త**

ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి వినతులను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు.

# ఎల్లుండి తాడిపత్రికి వెళ్లనున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లేందుకు పెద్దారెడ్డి సన్నాహాలు - డీఐజీ, జిల్లా ఎస్పీలకు మెయిల్స్ ద్వారా సమాచారం ఇచ్చిన పెద్దారెడ్డి
- తాడపత్రికొస్తే అడ్డుకుంటా అంటున్న జేసీ ప్రభాకర్ రెడ్డి - జిల్లా పోలీసు అధికారుల స్పందన పై ఉత్కంఠ

**అనంతపురం, మే 6,(ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణంలోని తన నివాసానికి కుటుంబ సభ్యులతో కలిసి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈనెల 8 వ తేదిన వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం డిఐజి, అనంతపురం ఎస్పీలకు మెయిల్స్ ద్వారా, వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలియ వచ్చింది. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి పట్టణము, తాడపత్రి నియోజకవర్గంలో వెళ్లేందుకు షరతులతో కూడిన అనుమతిని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన విషయం తెలిసిందే. ఐదు వాహనాలకు మించి వెళ్లరాదని, అంతకంటే మించి వెళితే తాడపత్రి సబ్ డివిజనల్ అధికారుల అనుమతి తీసుకోవాలని , తాడపత్రి కి వెళ్లేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తదితర చర్యలపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఇరువర్గాల వాదన తర్వాత హైకోర్టు ఆదేశాలిచ్చింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు మేరకు సోమవారం జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిసి తాడపత్రి కి వెళ్ళాలని మా ఎమ్మెల్యే పెద్దారెడ్డి భావించారు.. ఈనెల తొమ్మిదో తేదీన ఉరవకొండ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తుండడంతో తగిన ఏర్పాట్లు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా ఎస్పీ ఉరవకొండ ప్రాంతానికి వెళ్ళినట్లు సమాచారం. అందులో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీని కలిసేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎస్పీ క్యాంప్ ఆఫీస్ కి వెళ్లారు. అయితే జిల్లా ఎస్పీ కార్యాలయం కే జిల్లా ఎస్పీ వస్తారని అధికారులు సమాచారం ఇవ్వడంతో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఇతర వైసీపీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం కు వెళ్లారు.. అయితే అక్కడ కొద్దిసేపు వెయిట్ చేసినా జిల్లా ఎస్పీ కార్యాలయం కు రాకపోవడంతో జిల్లా అడిషనల్ ఎస్పీ నీ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరాముడు కలిసి పరిస్థితిని వివరించి, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు అందజేసి వచ్చినట్లు సమాచారం.. కాగా జిల్లా ఎస్పీ కార్యాలయం బయట వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకరులతో మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రికి వెళ్లేందుకు వీలుగా హైకోర్టు ఉత్తర్వులు అందజేసేందుకు తాము జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చినట్లు చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లలో బిజీగా ఉండడం వల్ల ఎస్పీని కలవలేకపోయామని, అయితే ముఖ్యమంత్రి పర్యటన ముగిశాక తగిన ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ జగదీష్ చెప్పినట్లు వారు తెలియజేశారు. కోర్టు ఉత్తర్వులను అనుసరించి సెక్యూరిటీ ఇచ్చి పెద్దారెడ్డిని తాడిపత్రికి పంపాల్సిన బాధ్యత ఎస్పీపై ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా వైసీపీ జిల్లా నేతలు, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం సాయంత్రం సరికొత్త నిర్ణయం తీసుకున్నారని, ఈనెల ఎనిమిదో తేదీనే కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడపత్రి పట్టణానికి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.. ఇందుకు పోలీసు అధికారుల నుంచి లైన్ క్లియర్ అయిందని వైసిపి వర్గాలు చెబుతున్నాయి.. గత అసెంబ్లీ ఎన్నికల సమయం లో జరిగిన గొడవలు నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడపత్రి పట్టణంలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. పలుసార్లు ప్రయత్నించినప్పటికీ జిల్లా పోలీసు యంత్రాంగం అనుమతి ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టు అనుమతి రావడంతో తాడపత్రి కి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి సిద్ధమయ్యారు.. ఈ పరిస్థితుల్లో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పదేపదే మీడియాతో మాట్లాడుతూ తాడపత్రి నియోజకవర్గంలోకి పెద్దారెడ్డిని అడుగుపెట్టించే ప్రసక్తే లేదని బహిరంగ చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను ఎలా అమలు చేయబోతున్నారన్నది వేచి చూడాలి..



ఎస్పీ కార్యాలయం నుంచి బయటికి వస్తున్న వైసీపీ జిల్లా నేతలు



విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


## వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా సంచలనాత్మక కథనాలు ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త జాతీయ దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

| | | |
|---|---|---|
| హిదయతుల్లా<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>కక్కలపల్లి క్లస్టర్ గ్రామ పంచాయతీ | ప్రవీణ్ బాబు<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>ఎ.నారాయణపురం గ్రామ పంచాయతీ | అశోక్‌బాబు<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ |
| బాబా ఫక్రుద్దీన్<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ | రవిచంద్ర<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>సోమలదొడ్డి గ్రామపంచాయతీ | శ్రీధర్ రావు<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>అనంతపురం రూరల్ పంచాయతీ |
| మహమ్మద్ రఫి<br>గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి<br>రాచానపల్లి గ్రామ పంచాయతీ | మల్లికార్జున<br>గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి<br>కందుకూరు గ్రామ పంచాయతీ | గోవిందరాజులు<br>గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి<br>ఆలమూరు గ్రామ పంచాయతీ |
| పద్మావతి<br>గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి<br>చియ్యేడు గ్రామ పంచాయతీ | హైమావతి<br>గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శి<br>మన్నీల గ్రామ పంచాయతీ | రాజేశ్వరి<br>గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శి<br>పూలకుంట గ్రామ పంచాయతీ |
| ప్రవీణ్‌కుమార్<br>గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శి<br>కామారుపల్లి గ్రామ పంచాయతీ | చరణ్‌కుమార్<br>గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శి<br>చిన్నంపల్లి గ్రామ పంచాయతీ | |








## రాష్ట్ర పండుగగా సత్యసాయి శతజయంతి

**శ్రీసత్యసాయి జిల్లా, మే 06, ప్రభాతవార్త ప్రతినిధి**



భగాన్ సత్య సాయి శత జయంతి ఉత్స వాలను రాష్ట్ర పండుగగా జరుపు కుందామని ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యేడా నవంబర్ 23న సత్యసాయి బాబా శతజయంతి ఉత్స వాలను రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి అధికారులందరూ తగిన ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఈ జయంతి ఉత్స వాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఇప్పటి నుండే సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ జయంతి ఉత్స వాలకు దాదాపు 11 లక్షల మంది భక్తులు, పర్యాటకులు విచ్చేయనున్నట్లు సమాచారం. విఐపిలు, వివిఐపిలు ఈ ఉత్స వాలలో పాల్గొననున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను అధికారులు చేపట్టనున్నారు. ఈ శతజయంతి ఉత్స వాలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర పండుగగా గుర్తించాలని శాసన సభలో అనేకమార్లు ప్రస్తావించారు. వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను కలసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# "గాలి"ని వెంటాడిన ఓబుళాపురం మైనింగ్ శిక్ష

- ఎమ్మెల్యేగా గెలిచినా ఫలించని ఎత్తులు - కెఆర్‌సిపిని బిజెపిలో విలీనం







**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా డి హీరేహాల్ మండలంలో ఓబుళాపురం మైనింగ్ గనులను దోచుకున్నాడన్న కారణంతో ఓబుళాపురం మైనింగ్ అధినేత, గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్ధన్‌రెడ్డికి ఏడేళ్లపాటు నాంపల్లి సిబిఐ స్పెషల్ కోర్టు శిక్ష విధించడం చర్చనీయాంశంగా మారింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో డివి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధన్‌రెడ్డి, మైనింగ్ శాఖ రిటైర్డ్ అధికారి రాజగోపాల్, పిఏ ఆలీ, లింగారెడ్డి (చనిపోయాడు)లపై సిబిఐ కోర్టు ఏడేళ్లపాటు శిక్ష విధిస్తూ తెలంగాణ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఏఎస్ అధికారి కృపానందన్‌లను నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ విషయం అనంతపురం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. 2011 సెప్టెంబర్ 5వ తేదిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సిబిఐ అధికారులు గాలి జనార్ధన్‌రెడ్డిని బళ్లారిలో అరెస్టు చేశారు. ఈ కేసులో మూడున్నరేళ్ల పాటు హైదరాబాద్‌లోని చెర్లపల్లి జైలులో గాలి జనార్ధన్‌రెడ్డి శిక్ష అనుభవించారు. 2015 జనవరిలో సుప్రీం కోర్టు గాలి జనార్ధన్‌రెడ్డికి బెయిల్ ఇచ్చింది. ఆ బెయిల్‌లో షరతులు విధించింది. బళ్లారి, అనంతపురం, వైఎస్‌ఆర్ కడప జిల్లాలకు వెళ్లరాదని అప్పట్లో గాలి జనార్ధన్‌రెడ్డికి సుప్రీం కోర్టు ఆంక్షలు విధించింది. ఒక ఏడాది క్రితం ఆ మూడు జిల్లాలకు కూడా గాలి జనార్ధన్‌రెడ్డి వెళ్లేందుకు అనుమతిచ్చింది. దాదాపు 15 ఏళ్లుగా నాంపల్లిలోని సిబిఐ స్పెషల్ కోర్టు ఈ కేసును విచారించింది. ఎట్టకేలకు మంగళవారం సిబిఐ స్పెషల్ కోర్టు మాజీ మంత్రి ఓబుళాపురం గనుల అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి తదితరులపై శిక్ష విధిస్తూ నిర్ణయం తీసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది.

**ఫలించని గాలి రాజకీయ ఎత్తులు :**

కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా చుట్టు పక్కల జిల్లాల్లో ఒక హవా కొనసాగించిన గాలి జనార్ధన్‌రెడ్డిని

మిగతా 4లో...

# నీటి కోసం మహిళల పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న మహిళలు



కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

**కంబదూరు, మే 06, ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం అండేపల్లి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు, గ్రామస్తులు మంగళవారం మండుటెండలో పాదయాత్ర చేపట్టారు. అండేపల్లి గ్రామం నుంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఖాళీ బిందెలను చేత పట్టుకుని పాదయాత్ర చేపడుతూ మహిళలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు రామాంజనేయులతో కలిసి గ్రామస్తులు ,మహిళలు ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేశారు. సమయానికి అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో నిరసన తెలుపుతూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు జోక్యం చేసుకొని సమస్యను సద్దుమనగా చేశారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ అధికారులు ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి అవసరాల కోసం నీరు లేక వేసవి కాలంలో దొరికే అరకొర నీటితో నానా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ నీటి సమస్యను పరిష్కరించే నాధుడే కరువయ్యారన్నారు.

ఇదే విషయమై సర్పంచ్ పద్మావతమ్మను వివరణ అడగగా గ్రామంలో ఇప్పటికే మూడు బోర్లు వేయించామని అయితే వాటిలో నీరు లభ్యం కాలేదని తెలియజేశారు. ఎంపీపీ కుడా మాట్లాడుతూ నూతనంగా బోరు వేయించేందుకు ప్రతిపాదనలు పంపామని త్వరలో బోరు వేయిస్తామని చెప్పారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మహిళలు మండల పరిషత్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. కావున ఎమ్మెల్యే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జిల్లా పర్యటన ఏర్పాట్లను పూర్తి చేయాలి

- జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్ మే 06 ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లాలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రాంతాలలో ఎక్కడా చెట్లను తొలగించరాదని, న్యాచురల్ గా ఉండాలని, అనవసరమైన ఖర్చులు చేయరాదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనవసర బ్యారికెడ్ లను ఏర్పాటు చేయరాదని, అలాగే సభా ప్రాంగణంలో ఆ గ్రామానికి చెందినవారే ఉండే విధంగా చూడాలని, 14 నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గ నుండి 10 మంది ఆయకట్టు లబ్ధిదారులు, మొత్తం దాదాపు 3000 మంది మాత్రమే వచ్చేవిధంగా చూడాలని పిడి డిఆర్డిఏ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం, తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని, కూబింగ్ ఆపరేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని, అనుమానితులను గుర్తించాలని, అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయాలని, అలాగే అవసరం ఉన్నచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వీటిని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలని పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన కాన్వాయ్ గుడ్ కండిషన్ వాహనాలను ఏర్పాటుచేసి వాటిని పరిశీలించి సర్టిఫై చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. గుంతకల్, కొనకొండ్ల మీదుగా ఉరవకొండ వచ్చే రోడ్డును ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా దారి మళ్లించడం చేయడం జరుగుతుందని, దానిని గుంతకల్ నుండి వజ్రకరూరు మీదుగా ఉరవకొండకు చేరుకునే విధంగా చూడాలని తెలిపారు. హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లకు సంబంధించి ఒక టీం వచ్చిందని, వారితో సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలని, అలాగే ఒక తహసీల్దార్ ను లైజాన్ ఆఫీసర్ గా నియమించాలని అనంతపురం ఆర్డీవోను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద బ్యారికేడ్ ను, టెంట్, టెంపరరీ టాయిలెట్స్ ను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని వాటిని పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద వాహనాలు పార్కు చేయుటకు ఆర్అండ్బి ఎస్ఈ మరియు పంచాయతీరాజ్ ఎస్ఈ ఏర్పాట్లు చేసుకోవాలని, హెలిప్యాడ్ వద్ద నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఒక ఏఈ, లైన్మెన్ ను ఆర్అండ్బి ఎస్ఈ తో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కి ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రాగునీరు, బయో స్టాయిలెట్స్ ను హెలిప్యాడ్ మరియు సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చూడాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ప్రోటోకాల్ అరేంజ్మెంట్స్, బ్లాక్ కమాండోస్, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్, తదితరులకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లను చూసుకోవాలని, శానిటేషన్ పనులను సంబంధించి గుత్తి, గుంతకల్ మున్సిపల్ కమిషనర్లు మరియు డిపిఓ ఇంచార్జిగా ఉంటారని, గ్రీవెన్స్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి డిఆర్ఓ మరియు పిజిఆర్ఎస్ తహసీల్దార్ ఇన్చార్జిగా ఉంటారని, చాలామంది ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరుగుతుందని, వారికి సంబంధించి బస చేయడానికి గుంతకల్లులో ఏర్పాట్లను చేయాలని గుంతకల్లు మరియు గుత్తి తహసీల్దార్ లను ఆదేశించారు. అత్యవసర మందులను, అత్యవసర పరికరాలను, డాక్టర్లను, నర్సులను, అంబులెన్సులు, బ్లడ్ డోనర్స్ ను, మెడికల్ టీంలు, పారామెడికల్ స్టాఫ్, హెలిప్యాడ్ మరియు సభ ప్రాంగణం వద్ద క్యాంపులను, కాన్వాయ్ నందు మెడికల్ వాహనాన్ని, ఇతర చోట్ల 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బందికి హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ప్రభుత్వం కులగణనను పారదర్శకంగా చేపట్టాలి ..!

- దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు సమన్యాయం జరుగుతుంది - సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్ మే 6 ప్రభాతవార్త**

బిజేపి ప్రభుత్వం కులగణన ను పారదర్శకంగా చేపట్టాలని దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు సమన్యాయం జరుగుతుందని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మడకశిర మండలం నీలకంఠాపురంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరా రెడ్డి కులగణనపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతు గతంలో 2004,214 లో కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం లో కులగణన జరిగిందని దాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఇంతవరకు బహిర్గతం చేయలేదన్నారు. ఆర్టికల్ 155 సవరణ ద్వారా ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు వెంటనే అమలుపరచాలని, దేశంలోని అన్ని రాజకీయపార్టీలు ,ప్రజాసంఘాలు, పార్లమెంటులో రాహుల్ గాంధీ వత్తిడికి తలొగ్గి బిజెపి ప్రభుత్వం కులగణనకు ఒప్పుకోవడం మేము స్వాగతిస్తున్నాం అన్నారు, కులగణన గణన అప్పుడు యుపిఎ ప్రభుత్వంలో పదినెలల్లో పూర్తిచేసింది, ఇప్పటి సంకేతిక పరిజ్ఞానం ప్రకారం ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. 140 కోట్లమంది బారతీయుల వివరాలు సేకరించేందుకు ప్రశ్నావలి తయారు చేసేముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు , కులగణన విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి, కులగణన పారదర్శకంగ చేపడితే దేశవ్యాప్తంగ అన్ని రాష్టాల్లోని విధ్యాసంస్థల్లో ఒకె రిజర్వేషన్ విధానం అమలు జరుగుతుందన్నారు, కులగణన జరిగితే ఏపిలో స్థానిక సంస్థల్లో బి సి లకు అత్యదిక సీట్లు వచ్చే అవకాసముంది, బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు, తెలంగాణాలో జరిగిన కులగణనపై జిజెపి నాయకులు చేసిన విమర్శలే నేడు దేశవ్యాప్తంగ కులగణన చేయడానికి మార్గం సుగమమైందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కులగణన పారదర్శకంగ జరిపితే దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

## రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం కన్వీనర్

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 6 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తి గ్రామంలో మంగళవారం తెదేపా మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, పలువురు నాయకులు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నవాళ్లు కూడా మండలంలోని అధ్వానంగా ఉన్న రోడ్లు అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో కళ్యాణదుర్గం నుంచి కన్నేపల్లి వరకు 18 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం దాదాపు 12 కోట్లు పైగా ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రూవల్ చేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అప్రూవల్ వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రోడ్డు పనులు ప్రారంభమవుతాయని, ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తారని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జులు ఓబులేసు, నాగరాజు, ఎంపీపీ భర్త వన్నూరుస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం సదస్సుకు కదిరికి తరలిన బిజెపి నాయకులు

లేపాక్షి, మే 06 ప్రభాత వార్త :



కదిరికి తరలిన బిజెపి నాయకులు.

కదిరిలో మంగళవారం నిర్వహించిన వాక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం ,2025 సదస్సుకు లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో కార్యదర్శి నాగభూషణ, ఉపాధ్యక్షుడు పలువురు బిజెపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు శేఖర్ అధ్యక్షతన వాక్స్ బోర్డ్ సవరణ చట్టం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాక్స్ బోర్డ్ సవరణ చట్టం రాయలసీమ ప్రోగ్రాం కన్వీనర్ కాపురామచంద్రారెడ్డి, రాష్ట్రమైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, నంద్యాల జిల్లా ఇన్చార్జి బ్రహ్మం తదితరులు హాజరవుతున్నట్టు వారు తెలిపారు.

## కంచి సముద్రం అంగనవాడి సెంటర్లలో కిషోర్ వికాసం, బాలికలకు అవగాహన

లేపాక్షి , మే 06: ప్రభాత వార్త



కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కంచి సముద్రం అంగన్వాడీ కేంద్రంలో కిశోర వికాస కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర బాలికల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కిశోర బాలికలు ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి వివరించారు.ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రానికి క్రమం తప్పక రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శాంతమ్మ,రూప, శశికళ, సుజన, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన యూనియన్ బ్యాంకు వద్ద తెదేపా ధర్నా

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

వార్త ప్రభావం



వేపులపర్తి యూనియన్ బ్యాంక్ లో రైతుల సమస్య పరిష్కారానికి చొరవ చూపిన తెదేపా కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు వార్తాపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు మండల వ్యాప్తంగా ఉన్న తేదేప నాయకులతో కలిసి మంగళవారం బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి యూనియన్ బ్యాంక్ శాఖ ఎదుట రైతుల తరఫున తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు 3 గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. వేపులపర్తి యూనియన్ బ్యాంక్ శాఖ లో రైతులు 2025 వ సంవత్సరం కి సంబంధించిన క్రాప్ లోన్స్ రెన్యువల్ కోసం యూనియన్ బ్యాంక్ అధికారులు రైతుల నుంచి అప్పు మరియు వడ్డీ రెండు కలిపి రైతుల ద్వారా కట్టించుకోవటం వలన రైతులు తీవ్రంగా నష్టోతున్నారని గత వారం 2804 2024 న రైతుల తరఫున పెద్ద ఎత్తున ధర్నా చెప్పట్టడం జరిగింది. ఆరోజు యూనియన్ బ్యాంక్ మేనేజర్ స్పందించి వడ్డీ మాత్రమే కట్టించుకుని లోను రెన్యువల్ చేస్తానని చెప్పి మళ్లీ రైతుల దగ్గర అసలు మరియు వడ్డీ రెండు కట్టించుకోవడం మొదలుపెట్టారు. అసలు వడ్డీ కట్టిన వారికి మాత్రమే ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని రైతులను మోసం చేస్తూ వడ్డీ మాత్రమే కట్టిన వారికి ప్రభుత్వ రాయితీ వేస్తున్నాడని ఈ విషయం తెలుసుకున్న యూనియన్ బ్యాంకు ఖాతాదారులు, రైతులు నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారిని పిలిపించి వడ్డీ మాత్రమే కట్టించుకుని లోన్ రెన్యువల్ చేయాలని రైతుల తరఫున పెద్ద ఎత్తున నిరసన చేయడం జరిగింది. స్పందించిన ఉన్నతాధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకొని ప్రభుత్వా రాయితీ రైతులకు అందించాలని చెప్పడంతో ఎట్టకేలకు యూనియన్ బ్యాంకు ఉన్నతాధికారి స్పందించి వడ్డీ మాత్రమే కట్టించుకుని లోన్ రెన్యువల్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ, క్లస్టర్ వన్ ఇంచార్జ్ ఓబులేష్, క్లస్టర్ 2 ఇన్చార్జ్ నాగరాజు, మాజీ ఎంపీపీ వన్నూరస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, యూనియన్ బ్యాంకు ఖాతాదారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద్ కదిరికి బదిలీ

పుట్టపర్తి టౌన్, మే 06, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద్‌ను బదిలీచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మంగళవారం ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు సమాచారం. కదిరి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఉన్న ప్రహల్లాద్ పదోన్నతి పై పుట్టపర్తి కమిషనర్‌గా గత ఆరు నెలల క్రితం నియమితులయ్యారు. అయితే ఆయనపై పలు అవినీతి ఆరోపణలు వచ్చినందున ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రమోషన్ బదులు డిమోషన్ ఇస్తూ తిరిగి శానిటరీ ఇన్స్పెక్టర్‌గా కదిరికే బదిలీ చేసినట్లు తెలిసింది.దీంతో ఈయనకు డిమోషన్ ఇచ్చినట్లు సమాచారం.

## ఆర్డిటి కోసం ప్రజా ఉద్యమం తప్పదు మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు, మే 06 ప్రభాతవార్త



విన్సెట్ ఫాదర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎంపీ.

ఆర్డీటీకి ఫారిన్ కాం ట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్సీ ఆర్ఎ) రిజిస్ట్రేషన్ ను రెన్యూవల్ చేయకపోతే ప్రజా ఉద్యమం తథ్యమని మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం మండలకేంద్రంలోఉన్న ఫాదర్ ఫెరర్ విగ్రహం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సేవ్ ఆర్డిటి కార్యచరణలో భాగంగా త్వరలో చేపట్టే బైక్ ర్యాలీ సంబంధించిన రూట్ మ్యాప్‌ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ అనేది స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని, ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగమన్నారు. వెనుకబడిన ఈ జిల్లాలో ప్రజల కష్టాలను గమనించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డీటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆర్డీటీకి విదేశాల్లో ఉన్న ఎంతోమంది దాతలు ఆర్థికంగాచేయూత అందించారన్నారు.ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. అలాంటి సంస్థకు ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ సేవలకు అంతరాయం ఏర్పడిందన్నారు. దీని ఫలితంగా ప్రజలంతా ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆర్డీటీ కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చాములూరు రాజగోపాల్, వైసిపి ముఖ్య నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, నాగరాజు,మండల కన్వీనర్లు ఎమ్మెస్ రాయుడు, జెడ్పిటిసి నాగరాజు ,సూర్యనారాయణ, డి, తిప్పేస్వామి,ఎమ్మార్పీఎస్ టైగర్ వన్నూరు స్వామి, మండల కన్వీనర్లు వివిధ అనుబంధ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదెప్పకు సన్మానం

కంబదూరు, మే 06, ప్రభాతవార్త



ఆదెప్పను సన్మానిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ సీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రాళ్ల అనంతపురం మాజీ సర్పంచ్ ఆదెప్ప ఎంపిక కావడంతో ఎరుకల సంఘం నాయకులు, పలువురు ప్రజలు మంగళవారం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాము, కేశవ, నాగేంద్ర, ఓబన్న, మంద నాగరాజు, వెంకటేశులు, రామాంజినప్ప , నాగరత్నమ్మ, శివయ్య, పెద్దన్న, గంగప్ప, సదానంద, నాగరాజు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం

- ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



డిపిటిఓను సన్మానిస్తున్న ఎపి పిటిడి ఎంప్లాయీస్ యూనియన్‌నాయకులు

పుట్టపర్తి, మే 6, ప్రభాతవార్త

కార్మిక సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేస్తామని ఎపి పిటిడి ఎంప్లాయీస్ యూనియన్‌నాయకులు పేర్కొన్నారు. మంగళవారం సత్యసాయి జిల్లా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు కార్యవర్గ సభ్యులు డిపిటిఓ మధుసూధన్‌ను కలుసుకున్నారు. ఈ నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శులు నబి రసూల్, నాగార్జున రెడ్డిలు పరిచయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీసత్యసాయిజిల్లా నూతన కమిటీని డిపిటిఓకు పరిచయం చేయడంతో పాటు పలు సమస్యలను విన్నవించినచడం జరిగిదని తెలియజేశారు. ఇందుకు డిపిటిఓ మధుసూధన్ స్పందిస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి మా వైపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జి.వై.పి.రావు, కె.శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.నారాయణస్వామి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఎస్.రెడ్డి, ఉపాధ్యక్షులు బి.నరసింహులు, ఎం.బాబయ్య, ఎ.శోభారాణి, డి.సిద్ధగంగప్ప, ట్రెజరర్ డి.వి.రమణప్ప, ప్రచార కార్యదర్శి బి.ఆదినారాయణ, జాయింట్ సెక్రెటరీలు పి.ఖలీల్‌బాషా, ఎం.పెద్దన్న, ఆర్.వి.లక్ష్మి, అసిస్టెంట్ సెక్రెటరీలు బి.వి.నరసింహులు, ఎ.ఎ.నాయక్, జి.వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యం...



ఏడవ అంగన్వాడీ కేంద్రంలో కిషోర బాలికలకు అవగాహన

డి.హీరేహాళ్, మే 06 ప్రభాతవార్త:



కిషోర బాలికలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని మహిళా పోలీస్ శ్వేత కిషోర బాలికలకు సూచించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ఏడవ, ఎనిమిదవ అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యవతి తదితరుల ఆధ్వర్యంలో కిషోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు లైంగిక విద్య, రుతు క్రమం లాంటి సామాజిక అంశాలతో పాటు పరిసరాలతో పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత విధిగా పాటించి ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించాలని తెలిపారు. కిషోర బాలికలు బాలికల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని దీంతో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది దామినిబాయి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారెమ్మ సేవలో మున్సిపల్ చైర్మన్



పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్, తదితరులు.

హిందూపురం టౌన్ మే 06 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని కట్టకింద వాల్మీకి వీధిలో వెలసిన మారెమ్మ దేవి ఆలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు జ్యోతుల మహోత్సవంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి హిందూపురం పట్టణప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్‌ను సన్మానించారు. అమ్మవారి జ్యోతుల మహోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అతిసారా బాధితులకు మెరుగైన వైద్య సేవలు ..! ఎమ్మెల్యే రాజు



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ మే 6 ప్రభాతవార్త,

రొళ్ళ మండల పరిధిలోని జిజి హట్టి అతిసార వ్యాధితో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించి అదుపులోకి తీసుకురావాలని ఇందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వైద్యశాఖ అధికారులకు చారవాణి ద్వారా ఖి తెలిపారు. మంగళవారం అతిసార వ్యాధితో 11 సంవత్సరాల చిన్నారి మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెంటనే స్పందించి చారావాణి ని ద్వారా సంబంధిత శాఖ అధికారులను అప్రమత్తం చేస్తూ అతి సారా వ్యాధితో బాధపడుతున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు చారవాణి ద్వారా వైద్యశాఖ అధికారులకు అతిసార వ్యాధి సోకిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే రాజు . జిల్లా వైద్యాధికారితో మాట్లాడుతూ పది రోజులపాటు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన చికిత్సను అందించాలని తెలియజేశారు. గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ :శుద్ధి చేసిన త్రాగునీటిని మాత్రమే ప్రజలకు అందించాలని సత్వరమే తాగునీటి ట్యాంకులను బ్లీచింగ్ చేయించి, త్రాగునీటి పైప్ లైన్ లలో ఎక్కడా మురుగునీరు చేరడానికి అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. మండల అభివృద్ధి అధికారులతో మాట్లాడుతూ అవసరమైన మేరకు నూతన తాగునీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయించి ప్రజలకు శుద్ధ తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్.

డి.హీరేహాళ్, మే 06 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని సిద్ధాపురం తాండ గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టుచేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల మేరలకు మంగళవారం సిద్ధాపురం తాండ శివారుల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే సిబ్బందితో దాడులు నిర్వహించి ఆరు మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.6,350 నగదు, 52పేక ముక్కలను స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది రంగారెడ్డి, రామాంజినేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నెమరు వేసుకున్న ఆనాటి తీపి జ్ఞాపకాలు.

కణేకల్లు, మే 06 ప్రభాతవార్త:



గురువులను సన్మానిస్తున్న చిన్న నాటి స్నేహితులు.

కణేకల్లు మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల నందు 1983-84సంవత్సరం లో చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి పాఠశాల స్నేహితులు అందరూ ఒకచోట చేరి వారి చిన్ననాటి జ్ఞాపకాలను ఇప్పటి పరిచయాలను ఒకరికొకరు తమ పరిచయాలని అందరితో కలిసి పంచుకున్నారు. వారికి చదువు చెప్పిన గురువులను అందర్ని అందరు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి ఒక పండుగలాగా ఆనందంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని ఘనంగా జరుపుకున్నారు. వివిధ సంస్థల కార్యక్రమాలు భారతనాట్య కూచిపూడి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఒకరు ఒకరు పరిచయాలు చేసుకుంటూ వారి కుటుంబాలు చాలా ఆనందంగా గడిపారు.

## శ్రీ కన్యకా పరమేశ్వర ఉత్సవ విగ్రహం ఊరేగింపు

కణేకల్లు, మే 06 ప్రభాతవార్త:



అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం శ్రీవాసవి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం వారిచే నూతనంగా నిర్మించిన శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి వెండి విగ్రహంను ఊరేగింపుగా శ్రీ చిక్కనేశ్వర దేవాలయం నుండి అమ్మవారి దేవాలయం వరకు భక్తుల కోలాటం భజన కార్యక్రమాల నడుమ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారి వెండి విగ్రహాన్ని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో చరి ప్రతిష్ట గావించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వారు అందరూ పాల్గొన్నారు.

## ఐరన్, ప్రోటీన్ సంవృద్ధిగా ఉండే సమతుల ఆహారం తీసుకోవాలి

- కిశోరి వికాసం కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త



కిశోరి వికాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

కిశోరి బాలికలు నెలసరి సమయంలో ఐరన్, ప్రోటీన్, విటమిన్ సి సంవృద్ధిగా ఉండే మంచి సమతుల ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ఉరవకొండ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించి 15 నుంచి 18 సంవత్సరాల వయసుగల బాలికలు, స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు, స్త్రీలు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. యోగా, వ్యాయామం చేయాలని, రుతుక్రమంను సురక్షితంగా, గౌరవంగా నిర్వహించుకోవడానికి ఇళ్లల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. రుతుస్రావం ప్రతినెల 3 నుంచి 7 రోజులపాటు ఉంటుందని ఈ సమయంలో వాడే ఉత్పత్తులు, వాటిని పారవేసే పద్ధతుల గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ సీడీపీవో వై.ఎల్లమ్మ, సూపర్‌వైజర్ ఎన్.విజయకుమారి, ఏటీవో శ్రీరేఖ, ఏఎన్ఎం మాలాశ్రీ, జి.ఎం.ఎస్ కె.నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఏపీటీఎఫ్ నిరసన

- మండల రెవెన్యూ అధికారులకు వివిధ డిమాండ్ల వినతిపత్రం అందజేత



తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త

విద్యా వ్యవ స్థలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా మండల తహశీల్దార్ కార్యాల యం ముందు మంగళవారం ఏపీటీఎఫ్ నిరసన తెలిపిం ది. ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఎస్.కిషోర్, ఉరవకొండ మండల అధ్యక్షులు దాసరి పాండురంగ, పూర్వ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆది రాజేష్, కె.నాగేంద్ర, మనోహర్, దాదా ఖలందర్ మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాల అంటే 1 నుండి 5వ తరగతులలో మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలలనే కొనసాగించాలన్నారు. ఇప్పటికే ఉనికిలో ఉన్న 6 నుండి 10 లేదా 12 తరగతుల వరకు ఉన్నత పాఠశాలను కొనసాగించాలన్నారు. 12వ పీఆర్సీ కమీషన్‌ను వెంటనే నియమించాలని, 30శాతం ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లం సమాంతరంగా ప్రవేశ పెట్టాలన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను వెంటనే ప్రకటించాలని, 2003 డీఎస్సీ వారికి ఓపీఎస్ అమలు చేయాలని, ఏకరీతిలో పదోన్నతుల కోసం సీనియార్టీ జాబితాలు తయారు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం రెవెన్యూ సిబ్బందికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ కార్యకర్తలు అశోక్‌కుమార్, మనోహర్, శర్మాస్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో రైతు నుండి నగదు అపహరణ

గుత్తి, మే 6 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ఓ రైతు బ్యాంకులో నగదు డ్రా చేసుకొని బయటికి రాగా గుర్తుతెలియని వ్యక్తి అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుత్తి మండలం మాముదూరు గ్రామానికి చెందిన మల్లికార్జున తన కుమార్తె వివాహ నిమిత్తం కెనరా బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి లక్ష రూపాయలు గోల్డ్ లోన్ తీసుకున్నాడు. ఆ డబ్బును తన ద్విచక్ర వాహనంలో బ్యాగులో ఉంచి బ్యాంక్ సమీపంలో ఉన్న దుకాణంలో చిల్లర తీసుకుంటూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇరువురు పతకం మేరకు ముందుగా ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనం తీసుకొని బ్యాంకు వద్దకు రాగానే ఆగంతకుడు ఆ రైతు ద్విచక్ర వాహనం లోనీ బ్యాగులో ఉంచిన నగదును తీసుకొని అప్పటికే సిద్ధంగా ఉన్న మరో వ్యక్తి ద్విచక్ర వాహనం లో ఎక్కి పరారయ్యారు. సదరు రైతు లబోదిబోమంటూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 8న రామలయ నిర్మాణానికి భూమి పూజ

అగళి, మే 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో నూతనంగా రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైన స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని తెలుగుదేశం నాయకులు జయరామ్ తెలిపారు.

## కొనసాగుతున్న పోలీస్ పికెట్

అగళి, మే 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో గత 10 రోజులుగా పోలిస్‌పికెట్ కొనసాగుతోంది, గ్రామంలో 10రోజుల క్రితం కొల్హాపురి మహాలక్ష్మిదేవి వేడుకలు జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఎస్సీ కాలనీలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం దేవికి హారతులు తీసుకుని పోయే సందర్భంలో నరసింహమూర్తి అనే వ్యక్తి అకస్మాత్తుగా మ ృతి చెందాడు. అప్పటి నుంచి గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతుందని సమాచారం అందడంతో ముందు జాగ్రత్తగా ఎస్ఐ వీరేష్ పోలీస్‌పికెట్‌ను ఏర్పాటు చేశారు. ఒక్కో వర్గం నుంచి 15 మందిని పోలీసులు బైండోవర్ చేసి తహశీల్దారు ముందు హాజరు పరిచారు. ఇరు వర్గాలపై బైండోవర్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికీ పోలీస్‌పికెటింగ్ కొనసాగుతోంది. ఏది ఏమైనా ఎలాంటి ఘర్షణలకు, గొడవలకు ఆస్కారం లేకుండా కోడిపల్లి గ్రామస్తులు ముఖ్యంగా ఎస్సీ కాలనీ వాసులు ప్రశాంతంగా ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

03ATP06_03ATP06.qxd 06-05-2025 PM 10:43 Page 1



## సమస్యల పరిష్కారం పై విస్తృతంగా తనిఖీలు చేసిన డిపిఓ



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న డిపిఓ

**అనంతపురం కలెక్టరేట్ మే 6 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజ నాయుడు ప్రజా సమస్యలు పరిష్కారములు గ్రామపంచాయతీలలో తనిఖీలు నిర్వహించామని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు చెప్పారు. జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయం లోని డిపిఓ ఛాంబర్ లో అనేక అంశాలను ఆయన వెల్లడించారు. అలాగే పంచాయతీ అధికారులచే సమావేశం కూడా నిర్వహించారు. పబ్లిక్ ప్రజా వేదికలలో వచ్చిన సమస్యలను జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు బుక్కరాయసముద్రం మండలంలో అనేక పంచాయతీలలో సమస్యలను పరిశీలించామన్నారు. సమస్యలలో భాగంగా తాగునీటి సమస్యపై తనిఖీ: బుక్కరాయ సముద్రం మండల పరిధిలోని నేసే వీధి, జనచైతన్య కాలనీలో తాగునీటి సమస్య పై వచ్చిన పిర్యాదులో భాగముగా సందర్శన చేశారు. మూడు రోజులలోగా పైప్‌లైన్ వేసేలా పంచాయతీ కార్యదర్శిని, ఈ ఓ ఆర్ డి ని ఆదేశించారు. సర్పంచుకు మరియు గ్రామీణ నీటి సరఫరా అసిస్టెంట్ ఇంజనీర్, అధికారులకు తగిన సూచనలు ఇచ్చామన్నారు. అలాగే మేక పిల్లల సంరక్షణలో భాగంగా ప్రమాదంలో చనిపోయిన మేకలకు బీమా మంజూరయ్యే విధంగా డాక్టర్లు చూడాలని ఆయన అన్నారు. లైసెన్స్ ఇంజనీర్లు,సర్వేయర్లతో సమీక్ష సమావేశంఅనంతపురం జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజ నాయుడు సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయములో లైసెన్స్ ఇంజనీర్లు, సర్వేయర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారిత లేఅవుట్లు, అనధికార లేఅవుట్లు మరియు భవన నమూనాల ప్రణాళికలపై లైసెన్స్ ఇంజనీర్లు,సర్వేయర్లతో విస్తృతంగా చర్చించారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా సమర్పించాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ నిర్ణయించిన ఫీజుల మేరకే వసూలు చేయాలని, అదనపు వసూళ్లు ఏవీ జరగరాదని గట్టి ఆదేశాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికార లేఅవుట్ల అనుమతుల విషయంలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. అలాగే జిల్లా లోని అందరు పంచాయతీ కార్యదర్శులు భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా ఆన్లైన్ నందు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో హరీష్ ఆహుడా ప్లానింగ్ జూనియర్ సహాయకులు మరియు డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు

## ఆర్డీటి పేదల బతుకుల్లో వెలుగు రేఖ

- రెండవ రోజు రిలే దీక్షల్లో అనిల్ కుమార్




రిలే దీక్షల్లో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

**అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త**

పేద ప్రజల బతుకుల్లో వెలుగు రేఖ లాంటి ఆర్డీటిని ఎప్పటికీ మర్చిపోలేని సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు అనంతపురం అనిల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేయాలని సుగమంచి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథిగా అనంతపురం అనిల్ కుమార్ విచ్చేసి మాట్లాడారు. ఆర్డిటి పేదరిక నిర్మూలన అట్టడుగు వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జీవితకాలం కొనసాగిందన్నారు. నిస్వార్థ, సామాజిక సేవకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జీవితకాలం పేదల గుండెల్లో నిలిచిపోయారన్నారు. సాకే హరి మాట్లాడుతూ.. ఆర్డీటిని కోల్పోతే ఎస్సీ ఎస్టీల బతుకులు అంధకారంలోకి నెట్టి వేయబడతాయని సేవ్ ఆర్డీటి సేవ అనంతపురం నినాదాలతో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీక్షలకు మద్దతుగా వివిధ కుల ప్రజా సంఘాలు నాయకులు కొట్టాల శ్రీరాములు, హైకోర్టు అడ్వకేట్ గంగన్న, బీసీ సమన్వయ కమిటీ సి.శ్రీరాములు ఆర్డీటి మాజీ ఉద్యోగి రవి, విజయ భాస్కర్, ఆర్టీఐ వన్నూరప్ప, ప్రజా రక్షణ సమితి సాకే ఆదినారాయణ, సామాజిక కార్యకర్త భీమ్ సేన, మాల మహానాడు ఓబులేసు, ఆర్టీఐ కుళ్లాయప్ప, ఆశ్రయ కృష్ణారెడ్డి, తెలుగు వెలుగు టీవీ రెడ్డి, సాకే గోవర్ధన్, రామకృష్ణ, దేవి, రాజమ్మ, నిర్మల శశికళ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా మల్లారెడ్డి

**అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త**



మల్లారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

నూతనంగా గుత్తి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మల్లారెడ్డిని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం అనంతపురంలో కలిసి ఏపీ ఎంఈఓ-2 అసోసియేషన్ అనంతపురం జిల్లా పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఈఓ-2 అసోసియేషన్ రాష్ట్ర సలహాదారు డాక్టర్ రామచంద్ర, ఎంఈఓ-2 గుమ్మగట్ట, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురు ప్రసాద్, ఎంఈఓ-2 పెద్దవడుగూరు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు భవాని శంకర్, ఎంఈఓ-2 కణేకల్ ఓబుళపతి ఎంఈఓ 2, పెద్దపప్పూరు, పాలుపంచుకున్నారు.

## మహిళలు స్వయం శక్తిగా ఎదగాలి..ఎంపీపీ




మహిళలతో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

**బుక్కరాయసముద్రం మే 6 ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా స్వయంశక్తిగా ఎదగాలని ఎంపీపీ దాసరి సునీత పిలుపునిచ్చారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రన్ని వారితోపాటు ఎంపీడివో సాల్మన్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాలమేరకు మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రన్ని ఏర్పాటు చేయడంజరిగింది. ఇక్కడ శిక్షణ పూర్తిచేసుకొన్న తరువాత ఉచితంగా కుట్టుమిషన్ మంజూరు చేస్తారు, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం హాజరుపట్టికను పరిశీలించారు. వారికి ఏవిధంగా శిక్షణ ఇస్తున్నారు అని అడిగి తెలుకున్నారు. క్రమం తప్పకుండ సెంటర్‌కు రావాలన్నారు. కొత్త కొత్త డిజైన్లు నేర్చుకోవడం వలన ఎంతో ఉపయోగమన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరు ఉపయోగించుకోవాలన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం

-ధర్నాలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ

**అనంతపురం మే 06, ప్రభాతవార్త**



ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో అధికార, పాలకవర్గాలు పూర్తిగా విఫలమైయ్యారని సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ విమర్శించాడు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట కార్మికులు రెండవ రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య, ఇంజనీ రింగ్ విభాగాల్లో అనారోగ్యంతో మృతి చెందుతున్నారని, వారి కుటుంబాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్మికుల సంఖ్యను పెంచాలని, పని భారం తగ్గించాలని, మృతుల కుటుంబాల్లో ఉద్యోగం, కరోనాలో ప్రాణాలకు తెగించి సేవలు అందింస్తే వారి కుటుంబాలకు కనీస ఉపాధి భద్రత కూడా కల్పించలేదని దుస్థితి. రెండు రోజులుగా ధర్నా చేస్తున్న పాలక, అధికారయంత్రాంగం కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పలేని దుస్థితిలో వుందన్నారు. కార్మికుల సమస్యలపై స్పందించకపోతే ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా 20,21 తేదీల్లో కూడా సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు నాగభూషణం, ఎటిఎం నాగరాజు, ఎర్రిస్వామి, యుటిఎఫ్ నాయకులు లింగమయ్య, సుబ్బరాఉడు, సురేంద్ర, లక్ష్మి నారాయణ, రెగ్యులర్ కార్మిక సంఘం నాయకుల మత్తురాజు, సాకె తిరుమలేసు, లక్ష్మినరసమ్మ, శ్రీనివాస్‌మూర్తి, రాఘవేంద్రప్రసాద్, నాగేంద్ర, పెన్నా, కుమార్, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపేట సచివాలయమును తనిఖీ చేసిన ఎంపీడీవో

**అనంతపురం రూరల్, మే 06 ప్రభాతవార్త**



సచివాలయమును తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని సచివాలయం 1ను ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు,కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హీదయ తుల్లా తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలలో సర్వే ఏవిధంగా జరుగుతుందని విషయాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలలో సర్వేలతోపాటు వివిధ పన్ను లను సకాలంలో పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఆయన తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామంలో వేసిన సీసీ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీలో సర్వేలు, పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలి

- డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు



పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహిస్తున్న డిప్యూటీ ఎంపీడీఓ

**అనంతపురం రూరల్, మే 06 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలో ఇంటీ పన్నులు, అదే విధంగా పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలియజేశారు. మంగళవారం అయన ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ వెబ్సైట్లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు, మరియు గ్రామ పంచాయితీ ప్రొఫైల్ కు సంబందించిన అన్ని వివరాల నమోదుపై వారి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటీ పన్నులు, పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు అశోక్ బాబు,బాబా ఫక్రుద్దీన్, శ్రీధర్ రావు,గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, గ్రేడ్ 4 హై మావతి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సి అభివృద్ధికి ప్రజలందరి సహకారం కావాలి

- సిహెచ్‌సి అభివృద్ధికి అభయా ఫౌండేషన్ చేయూత అందిస్తుంది
- అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర



మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**శింగనమల, మే 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి ప్రజలందరి సహకారం అందించాలని అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు అభయ ఫౌండేషన్ వారు దాదాపు 5 లక్షలతో 500 లీటర్ల ఆర్ఓ ప్లాంట్, 80 లీటర్ల కూల్ వాటర్ ఫ్రిజ్, 3 లీటర్లతో హాట్ వాటర్ డిస్పెన్సనర్, రెండు వీల్ చైర్స్, డైనింగ్, వెయిటింగ్ హాల్ ఫర్నీచర్ అందజేశారు. ఈ సందర్భంగా అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రికి వందల మంది రోగులు తమ ఆరోగ్యం బాగుకోసం ఆసుపత్రికి వస్తుంటారని, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అభయ ఫౌండేషన్ ద్వారా కల్పించడం తమకెంతో సంతోషకరమని అభయ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,నిరుద్యోగ యువతకు డ్రైవింగ్, కంప్యూటీర్ శిక్షణ, మగ్గం, ఎలక్ట్రీషన్, టివి మెకానిక్ మొత్తం 9 రంగాలలో ఉచిత భోజన వసతి కల్పించి శిక్షణ ఇస్తున్నట్లు ఈ అవకాశాన్ని నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో శింగనమల మెడికల్ ఆఫీసర్ రోహినాథ్, డా.ప్రవీణ్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మారుతినాయుడు, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, బోయ సత్యనారాయణ, మట్లగొంది అనిల్, కాయల రమణ, జడేజా, రాజాబాబు, ఇఓఆర్డి వెంకటలక్ష్మి, సలకం చెరువు నాగలింగం, రవి శంకర్, పుల్లయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు పంటలకు బలం

- మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర



భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పామిడి, మే 06 ప్రభాతవార్త**

భూసార పరీక్షలు పంటలకు బలాన్ని చేకూరుస్తాయని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. పామిడి కొత్తపల్లి రైతు సేవా కేంద్రం పరిదిలోని రైతులకు మంగళవారం భూసార పరీక్షలపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూ భూసార పరీక్షలను చేయించుకోవటం కారణంగా వ్యవసాయం ఆశాజనకంగా ఉంటుందని అధిక దిగుబడులు సాధించి లాభాలు ఘడించవచ్చని తెలిపారు. భూమిలో ఏయే పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు చాలా అసరం అన్నారు. భూసార పరీక్షల ఆధారంగా సాగు చేస్తున్న పంటలకు ఎరువులను వినియోగించాలని తెలియజేశారు. భూసార పరీక్షా కేంద్రం టెక్నికల్ ఏఓ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భూమి యొక్క సారాన్ని పరీక్షించి తెలుసుకునే పద్ధతినే భూసార పరీక్ష అంటారంటూ భూసార పరీక్ష ఎలా చేయాలో వివరించారు. 2025-26 సంవత్సరానికి మండలానికి 723 నమూనాలను టార్గెట్‌గా ఇవ్వటం జరిగిందని పొలంలో 5-6 చోట్ల 'వి' ఆకారంలో తవ్వి మట్టిని సేకరించి క్వార్టరింగ్ పద్దతి ద్వార అరకేజీ వచ్చేలా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, ఫయాజ్, ఎంపిఈఓ రామాంజనేయులు, పిఏసిఎస్ సీఈఓ రమేష్, రైతులు శంకర్‌రెడ్డి, సుంకిరెడ్డి, సుధాకర్, శివశంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శివారెడ్డి, వెంటరెడ్డి, బాలరాజు, రోహిత్ కుమార్, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, సుంకయ్య పాల్గొన్నారు.

## పాడి రైతులకు దాణా పంపిణీ

- పశువైద్యాధికారిణి డాక్టర్ ఉషాకిరణ్



దాణాను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారిణి డాక్టర్ ఉషాకిరణ్

**పామిడి, మే 06 ప్రభాతవార్త**

వేసవికాలంలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకే పాడి రైతులకు ప్రభుత్వం రాయితీతో దాణాను పంపిణీ చేస్తోందని పశువైద్యాధికారిణి డాక్టర్ ఉషాకిరణ్ పేర్కొన్నారు. పట్టణంలోని పశువైద్యశాల నందు మంగళవారం పాడి రైతులకు 50 శాతం రాయితీతో సమీకృత దాణాను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఉషాకిరణ్ మాట్లాడుతూ పశువుల విక్రయాలను తగ్గించి పాడి ఉత్పత్తులను పెంచేందుకు ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన పశుపోషకులు ఈలబ్ధి పొందేందుకు అర్హులని ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గాను విడతల వారిగా 450 కిలోల దాణాను 50 శాతం రాయితీతో అందజేయటం జరుగుతుందన్నారు. టిడిపి కన్వీనర్ ముసలిరెడ్డి మాట్లాడుతూ పశుపోషకులకు రాయితీతో సమీకృత దాణాను రైతు సేవా కేంద్రాలు, పశువైద్యశాలల్లో కిలో రూ.11.10లకే పంపిణీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వార 20 శాతం ప్రోటీన్ కలిగిన దాణాను తొలిసారిగా అందించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏహెచ్ఎలు, పశుపోషకులు పాల్గొన్నారు.

## ఆశాలను కార్మికులుగా గుర్తించి, వేతనాలు పెంచాలి



మాట్లాడుతున్న ఏపి ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు

**రాప్తాడు, మే 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలను కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలని అనుబంధం 20వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నోటీసు డాక్టర్ శివకృష్ణకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు మాట్లాడుతూ.. రాప్తాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీ ఆశా వర్కర్స్‌ను యూనియన్ ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒప్పంద జీవోలను విడుదల చేయాలని, నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని, డిమాండ్ సాధనకై కేంద్ర కార్మిక ప్రభుత్వాల సంఘాల పిలుపు మేరకు మే 26న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో ఆశ వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వంగ సంస్థలు పరిరక్షించాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు 26,000 పెంచాలని చట్టబద్ధమైన సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశలను మార్పు చేయాలని కోరుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొనాలని యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు.టి.రామాంజనేయులు, డాక్టర్ శివకృష్ణ, డి.గాయత్రి, ఎం.నాగేంద్రమ్మ, ఏ.అరుణ, ఎం.అక్కమ్మ ఎం.లక్ష్మినరసమ్మ, ఎస్.చెన్నమ్మ, ఏ.వెంకటలక్ష్మి, ఎస్.ముత్యాలమ్మ, సి.లక్ష్మిదేవి, కె.సువర్ణ, ఎస్.నాగవేణి, అరుణ, కె.అనిత, వై.సావిత్రి, సి.నాగేశ్వరి, కె. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించండి

**నార్పల, మే 06,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని మంగళవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. మండల కార్యదర్శి. సాకే గంగాధర్, పెద్ద పెద్దయ్య మాట్లాడుతూ నార్పల మండలం వ్యాప్తంగా 17, గ్రామపంచాయతీ లు ఉండగా కొన్ని గ్రామ పంచాయితీలలలో మాత్రమే ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. మిగతా గ్రామాలలో రాజకీయ ఆధిపత్య పోరులో ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం దారుణం. ఉపాధి హామీ పనులు కల్పించండి అని ఏకంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద కూలీలు మొరపెట్టుకున్న పనులు కల్పించలేదు. ఎంపీడీవో పై ఏవైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఎమ్మెల్యే వారి అనుచరులకు ఇవ్వడం కోసం రాజకీయ ఆధిపత్యంలో భాగంగా కొన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేయన్నందున పనులు కల్పించలేదని గ్రామాలలో ప్రజల వాపోతున్నారు. వెంటనే ఎంపీడీవో కలగజేసుకొని రాజకీయ ఒత్తిళ్లు పక్కనపెట్టి. ఫీల్డ్ అసిస్టెంట్ లేని గ్రామాలలో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేసి పని అడిగిన ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, అనుబంధ సంఘమైన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఉపాధి కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఎంపీడీవోని మరొకసారి విన్నపిస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి, వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర, నారాయణప్ప, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ వార్డు కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

-మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు

**అనంతపురం మే 06 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సచివాలయ వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని ఆర్థిక శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఎపి గ్రామ,వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామ్‌నగర్‌లోని మంత్రి స్వగృహంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షుడు వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్రరావు, కోశాధికారి మహేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 3600 మంది వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్యదర్శులుగా పనిచేస్తున్నారని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైనవారికి అందించడంలో కీలక పాత్ర వహిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సచివాలయ శాఖల్లో అనేక కేటగిరీల వారికి పదోన్నతులు కల్పించారన్నారు. ఎఎన్ఎం, విఆర్ఓ, సిరికల్చర్, అగ్రికల్చర్ వాళ్లకు మంచి పేస్కేలు కల్పించి పదోన్నతి ఇచ్చారన్నారు. ఈ తరుణంలోనే ఇతర కేటగిరీలకు కూడా వారి శాఖాధిపతులు మెరుగైన పేస్కేల్, పదోన్నతుల కొరకు కూటమి ప్రభుత్వం హయాంలో ప్రతిపాదనలు పంపడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ క్రమంలో వెల్ఫేర్ సెక్రటరీలకు ప్రభుత్వ శాఖల్లో విద్యార్హత, సీనియార్టీ మేరకు పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్యదర్శులకు వివిధ సంక్షేమ శాఖలైన సాంఘిక సంక్షేమశాఖ, బిసి సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, మైనార్టీ సంక్షేమశాఖల్లో సర్వీస్‌రూల్స్ సవరణ చేసి ఆయా శాఖల్లో ఖాళీగా వున్న పోస్టుల్లో ఫీడర్ ఛానల్‌గా పరిగణించి పదోన్నత పోస్టుల్లో భర్తీ చేయాలని కోరామన్నారు. అలాగే మెప్మా, కార్మికశాఖ, వైద్య, విద్యాశాఖల్లో పదోన్నతి కొరకు పరిశీలించాలన్నామన్నారు. అలాగే వార్డువెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్యదర్శులకు ఇతరశాఖల విధులు కేటాయించకుండా స్పష్టమైన జాబ్‌చార్ట్ రూపొందించాలని, విధుల్లో చేరినప్పటి నుంచి సర్వీసును బట్టి రావాలసిన నోసినల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, ప్రొబేషన్ డిక్లేర్ చేయడం 9 నెలలు ఆలస్యమైనందున వాటికి ఎరియర్‌స ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశామన్నారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తామని సంఘం నాయకులకు హామి ఇచ్చారు. ఈ కార క్రమంలో నగర నాయకులు బి.రామకృష్ణ, డి.సుధాకర్, గిరిప్రసాద్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ చేయాలి



రాస్తారోకో చేస్తున్న ప్రజాసంఘల నాయకులు

**బుక్కరాయసముద్రం మే 6 ప్రభాతవార్త**

ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ ను రెన్యువల్ చేయాలని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తాడిపత్రి అనంతపురం ప్రధాన రహదారిలో రాస్తారోకో బిఎస్‌పి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా గ్రామ సర్పంచు ఎ పార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత 56 సంవత్సరాలనుండి పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు అనేక సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏను రద్దుచేయడంతో సంస్థకు వస్తున్న నిధలు రాకుండ నిలిచిపోవడంతో ఎంతోమంది పేదవిద్యార్థుల చదువులు ఆగిపోవాల్సి వస్తుంది. విద్యతోపాటు,వైద్యం, గృహనిర్మాణం, జీవనోపాధులు, క్రీడలు,తదితిర కార్యక్రమాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం కేంద్రం తో చర్చించి ఆర్డీటీ సంస్థకు నిధులు వచ్చేలా ఎఫ్‌సీఆర్ఏ ను రెన్యువల్‌చేయాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమం వారితోపాటు ప్రజాసంఘాల నాయకులు శ్రీరాములు, నాగరాజు, ఆదినారాయణ, ఆర్డీటి సిడిసి మెంబర్లు లాలెప్ప,సంఘం సభ్యులు ఎర్రకొండప్ప, నాగరాజు,నాగేంద్ర,రఘువీరా,బాలప్ప,ఆర్ కొండ తదితిరులు పాల్గొన్నారు.,

## బదలీపై వెళ్తున్న బ్యాంక్ సిబ్బందికి సన్మానం



బదిలీపై వెళ్తున్న బ్యాంకు సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**శింగనమల, మే 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కెనరాబ్యాంకు మేనేజర్ రమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినితారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం కెనరాబ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, కెనరా బ్యాంకులో శాలువాతో సత్కరించి, పూల బొకేను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు మేనేజర్ రమేష్ మాట్లాడుతూ.. రైతులు బాగుండాలన్న ఉద్దేశ్యంతో వారి అభివృద్ధి క ఒరకు రుణాలు మంజూరు చేశ్యామని, గతంలో మొండి బకాయిలు 8 శాతం ఉండగా, నేడు 4 శాతానికి ఉన్నాయన్నారు. శింగనమల కెనరాబ్యాంకు 90 శాతం అగ్రికల్చరల్ సేవలు అందిస్తోందని, తాము రుణాలను నిబంధనల ప్రకారం మంజూరు చేస్తామన్నారు. తమను ఏ విధంగా అయితే ఖాతాదారులు గౌరవంగా చూశారో కొత్తగా వచ్చే సిబ్బందని కూడా అదే విధంగా గౌరవించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు సి.వెంకటేష్, చక్రాయుపేట వెంకటరెడ్డి, రవికుమార్‌రెడ్డి, సోదనపల్లి శివారెడ్డి, ఎరిస్వామి, మట్ల గొంది సుదర్శన్, నెట్ సెంటర్ ఎరిస్వామి పాల్గొన్నారు.

## ఎడిసిసి బ్యాంకు చైర్మన్‌ను కలిసిన దండు శ్రీనివాసులు



ముంటి మడుగు కేశవరెడ్డికి పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు

**శింగనమల, మే 6 ప్రభాతవార్త**

ఇటీవల ఎడిసిసి బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైన ముంటిమడుగు కేశవరెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో తెలుగు యువత రాష్ట్ర అ ధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, పార్టీ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నసనకోట దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

- గ్రామ పెద్దలు, నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన సునీత, శ్రీరామ్
- పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్
- వెంకటాపురంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన సునీత, శ్రీరామ్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ లు



సన్మానిస్తున్న దృశ్యం

**రామగిరి, మే 6 ప్రభాతవార్త**

రామగిరి మండలం నసనకోట సమీపంలో ఈనెల 14వ తేదీ నుంచి జరగనున్న దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నిమగ్నమయ్యారు. మంగళవారం వారు గ్రామ పెద్దలు నాయకులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత ఈ ఉత్సవాలు జరుగుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కోటి 50 లక్షలతో సీసీ రోడ్లు, ఆలయానికి మెట్లు నిర్మాణం, ఆలయం ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తి చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు నిర్వాహకులకు సూచించారు. మరోవైపు ఇటీవల డిసిఎంఎస్ ఛైర్మన్‌గా నియమితులైన నెట్టెం వెంకటేష్ పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీరామ్‌ను ఘనంగా సత్కరించారు. పార్టీలో ఎంతో సీనియర్ నాయకుడుగా ఉన్న వెంకటేష్‌కు పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇచ్చినందుకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. మరోవైపు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున వెంకటాపురం తరలివచ్చారు. పరిటాల సునీతను, పరిటాల శ్రీరామ్‌ను పలు కార్యక్రమాలకు ఆహ్వానించారు. నాయకులందరితో సమావేశమై పార్టీకి సంబంధించిన అంశాలను వారు చర్చించారు. సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీని వేగవంతం చేయాలని, కే.ఎస్.ఎస్ నియామకాలను త్వరగా పూర్తి చేయాలని వారు సూచించారు.

# ఉపాధ్యాయ అభ్యర్థులకు గ్రాండ్ టెస్టులు...



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, మే 06 ప్రభాతవార్త:**

డిఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో అధిక మంది ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని తన స్వగృమంలో మంగళవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారాలోకష్‌బాబు ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేనివిధంగా దాదాపు 16వేలఉపాధ్యాయపోస్టులు భర్తీకినోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగుల్లో ఉద్యోగ భద్రత పట్ల ఓ నమ్మకం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 14మంది అత్యుత్తమ భోదకులచే వందరోజులపాటు 400మందికి టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఉచితశిక్షణ ఇప్పించామన్నారు. టెట్ పరీక్షల్లో 208మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. శిక్షణ పొందిన వారందరికి ఈ నెల 11 నుండి జూన్ 4వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10గ్రాండ్ టెస్టుల నిర్వాహణకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ఏపరీక్ష ఏరోజు నిర్వహించేది తెలియచేస్తామన్నారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. తాము నిర్వహించిన ఉచిత శిక్షణలో పాల్గొనని వారు కూడా ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే గ్రాండ్ టెస్టుల్లో పాల్గొనటానికి తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

**బసవతారకం కెన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత నిర్ధారణ పరీక్షలు**

ఇంటో అమెరికన్ బసవతారకం స్మారక కేన్సర్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో రాయదుర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీన కేన్సర్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తెలియజేశారు. కేన్సర్ లక్షణాలున్న వారు సుదూర ప్రాంతాలకు వెళ్లి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ఎన్నో వ్యయ ప్రయాసాలతో కూడుకున్నదన్నారు. ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే ఉచిత పరీక్షలు నిర్వహిస్తూన్నామన్నారు. అవసరమైన వారు ఆరోజు ఉదయం 9గంటలకు కణేకల్లు రోడ్డులోని ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో తమ పేర్లు నమోదు చేసుకుని అక్కడే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.

# ఘనంగా ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు



ఈశ్వరమ్మ సమాధి వద్ద పూజలు నిర్వహిస్తున్న రత్నాకర్ దంపతులు



వికలాంగులకు వీల్ చైర్ కుర్చీలు అందిస్తున్న రత్నాకర్

**పుట్టపర్తి రూరల్ మే 05 ప్రభాతవార్త:**

సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలో సమాధి రోడ్డులో గల ఈశ్వరమ్మ సమాధి వద్ద సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జెరత్నాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా ఈశ్వరమ్మ డేగా నిర్వహించడం జరుగుతోంది. తల్లి ఈశ్వరమ్మ కోరిక మేరకు సత్యసాయి పట్టణంలో జనరల్ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించారు. అలాగే బాబా విలువలతో కూడిన విద్యాసంస్థలను నెలకొల్పారు. ఉమ్మడి అనంత కరువు జిల్లాతో పాటు ఇతర జిల్లాలలో కూడా ప్రజల దాహార్తి తీర్చారు. అనంతరం శ్రీమతి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా ప్రశాంత్ నిలయంలోని సాయి కురువంత్ హాలులో ఉదయం భజనలు పూర్తి అయిన తరువాత పలువురికి కుట్టు మిషన్లు, వికలాంగులకు వీల్ చైర్ కుర్చీలు, ప్లంబర్లకు పరికరాలు, ఆర్ జె రత్నాకర్ అందజేశారు. రాష్ట్ర సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. శ్రీకాకుళం జిల్లా భక్తులు పర్తి యాత్రకు వచ్చిన వారిని రత్నాకర్ పలకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# "గాలి"ని వెంటాడిన ఓబుళాపురం మైనింగ్ శిక్ష

**మొదటిపేజి తరువాయి...** రాజకీయంగా ప్రయత్నాలు ముందుకు సాగలేదు. సుష్మస్వరాజ్ కేంద్ర మంత్రిగాఉన్నప్పుడు బళ్లారి చుట్టుపక్కల జిల్లాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి హవా కొనసాగింది. ఓబుళాపురం గనులను అడ్డం పెట్టుకుని ఆర్థికంగా లబ్ది పొందడంతోపాటు రాజకీయంగా కూడా ముందుకు అడుగులు వేశారు. అప్పట్లో ఒకవైపు కర్ణాటకలో బిజెపి అండదండలు కొనసాగాయి. అదే సమయంలో రాష్ట్రంలో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నపుపడు ఆయన అండదండలు కూడా పుష్కలంగా గాలి జనార్ధన్‌రెడ్డికి లభించాయని బలంగా ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఓబుళాపురం గనుల కేసు నడుస్తూ వచ్చింది. ఓబుళాపురం గనుల విషయంలో టిడిపి రాష్ట్ర నాయకులు కూడా గట్టి పోరాటాలే చేశారు. టిడిపి తరపున ఎమ్మెల్యేల బృందమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఓబుళాపురం గనులను పరిశీలించేందుకు వచ్చారంటే అప్పట్లో పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. బళ్లారి జిల్లా రాజకీయాల్లో తనదైన శైలిలో గాలి జనార్ధన్‌రెడ్డి చక్రం తిప్పిన చరిత్ర ఉంది. బళ్లారి బిజెపి కీలక నేత శ్రీరాములు ఒకప్పుడు గాలి జనార్ధన్‌రెడ్డికి కొండంత అండగా నిలబడుతూ వచ్చారు. అయితే బళ్లారి జిల్లా రాజకీయాలు మారుతూ వచ్చాయి, మిత్రులు శత్రువులు అయ్యారు. గాలి జనార్ధన్‌రెడ్డి శ్రీరాములు మధ్య విభేదాలు రేగాయి, మూడేళ్ల క్రిందట ఓబుళాపురం గనుల కేసులో బెయిల్ మీద ఉన్న గాలి జనార్ధన్‌రెడ్డి కళ్యాణ రాజ్య ప్రగతి ప్రకాశ (కెఆర్‌పిపి) అనే కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ తరపున 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బళ్లారి, కొప్పలు తదితర జిల్లాల్లో అభ్యర్థులను బరిలో దింపారు. బళ్లారి సిటీ నియోజకవర్గం నుంచి గాలి జనార్ధన్ నుంచి లక్ష్మి అరుణను బరిలో దింపగా, కొప్పల జిల్లా గంగావతి నుంచి గాలి జనార్ధన్‌రెడ్డి బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి సోదరులు బిజెపి తరుపున పోటీ చేశారు. కొప్పల్ జిల్లా గంగావతి నుంచి కెఆర్‌పిపి తరుపున గాలి జనార్ధన్‌రెడ్డి ఒక్కరే గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో గాలి తప్ప కెఆర్‌పిపి అభ్యర్థులు ఎవరూ గెలవలేదు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎన్నికలు జరిగిన ఆరు నెలలకే కెఆర్‌పిపిని బిజెపిలోకి విలీనం చేయడం జరిగిపోయింది. ఈ నేపథ్యంలో రాజకీయంగా ఏదో ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు కూడా ఫలించ లేదనిచెప్పవచ్చు.

# టిడిపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర మంత్రి సవితమ్మ



టిడిపి జిల్లా అధ్యక్షున్ని మంత్రి కలిసిన దృశ్యం

**గుత్తి, మే 6 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ను మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఆమె ఎమ్మిగనూరుకు వెళుతూ మార్గమధ్యంలో గుత్తిలో టిడిపి అధ్యక్షుడిని కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు, మాజీ కన్వీనర్ నరేంద్ర చౌదరి, బోర్వెల్ నాగరాజు, హెచ్‌ఎం రసూల్, జిలాన్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# మురడి అంజన్నను దర్శించుకున్న కర్ణాటక ఎంపి, ఎమ్మెల్యే.



స్వామివారిని దర్శించుకుంటున్న బళ్లారి ఎంపి, సొండూరు ఎమ్మెల్యే.

**డి.హీరేహాళ్, మే 06 ప్రభాతవార్త:**

డి.హీరేహాళ్ మండల పరిధిలోని మురడి ఆంజినేయ స్వామిని కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా ఎంపి తుకారం ఆయన సతీమణి సొండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణలు మంగళవారం స్వామివారిని సదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, మహామంగళ హారతి తదితర పూజలను ఆలయ అర్చకులు చేపట్టారు. అనంతరం బళ్లారి ఎంపి, సొండూరు ఎమ్మెల్యేలను ఆలయ అర్చకులు పూర్ణకుంబాలతో స్వాగతం ఫలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పాటిల్ అజయ్, వెంటరెడ్డి, ఇంజనీర్ పురుషోత్తంరెడ్డి, పాటిల్ సదాశివారెడ్డి, నరేష్‌రెడ్డి, శమి, కమూర్తిబాబు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కృషి చేయండి

- వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



అనంతను సత్కరిస్తున్న నేతలు

**అనంతపురం సిటీ, మే 6 ప్రభాతవార్త**

వైయస్సార్ సిపిలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని వైయస్సార్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండల నాయకులు ముసలన్నతోపాటు పలువురు నాయకులు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా ఏపి ఈ సెట్

**97.27 శాతం హాజరు**

**పలు కేంద్రాలను తనిఖీ చేసిన సెట్ ఛైర్మన్ సుదర్శన్‌రావు**



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఛైర్మన్ సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, మే 6 ప్రభాతవార్త**

ఏపి ఈ సెట్ 2025 పరీక్ష మంగళవారం సజావుగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 97.27 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రెంటు సెషన్స్‌గా నిర్వహించిన పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా 33,861 మంది దరఖాస్తు చేసుకోగా 32,956 మంది హాజరైనట్లు ఏపి ఈ సెట్ ఛైర్మన్ సుదర్శన్‌రావు, కన్వీనర్ దుర్గా ప్రసాద్‌లు పేర్కొన్నారు. పలు కేంద్రాలను ఆయన పరిశీలించి అక్కడి సౌకర్యాలపై ఆరా తీశారు. అదే విధంగా కన్వీనర్ దుర్గా ప్రసాద్ సైతం పరీక్షల కేంద్రాలను పరిశీలించారు.

# లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి

- క్షేత్ర పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ
- ఛాయాపురంవద్ద హెలిప్యాడ్, హంద్రీ వెడల్పు పనులు పరిశీలన
- జేసీ వెంట జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఇతర శాఖల అధికారులు



ఛాయాపురంవద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అధికారులతో మాట్లాడుతున్న జేసీ శివ్ నారాయణ్ శర్మ



స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జేసీ శివ్ నారాయణ్ శర్మ

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంవద్ద హెలిప్యాడ్, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను, గ్రామ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని, హెలిప్యాడ్ వద్ద త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అనంతపురం ఆర్డీవో, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈను ఆదేశించారు. హంద్రీనీవా కాలువ బ్రిడ్జీవద్ద అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని హంద్రీనీవా ఈఈకు ఆదేశించారు. గ్రామసభ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్లు ఆర్డీవోను ఆదేశించిన జేసీ డీపీవో, మున్సిపల్ కమీషనర్లు శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. తాగునీటికి ఏర్పాట్లు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం ఆయా శాఖల అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కేశవనాయుడు, శ్రీనివాస్, డీపీవో నాగరాజు నాయుడు, జెడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, పీఆర్ ఎస్‌ఈ జహీర్ అస్లాం, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ రాజగోపాల్, డీఎల్‌డీవోలు లలితాబాయి, విజయలక్ష్మి, హంద్రీనీవా ఈఈలు, తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదరికంపై యుద్ధం ప్రకటించిన విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్

- పేదరిక నిర్మూలనలో పేదల గుండెలను తాకిన సేవా కార్యక్రమాలు
- ప్రభుత్వం చేయలేని ఎన్నో పథకాలకు ఆర్డిటి ఆదర్శం
- ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసి అనంత జిల్లాను ఆదుకోవాలి
- విలేకరుల సమావేశంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం, మే 6 ప్రభాతవార్త**

అనంతపురం కరువును కళ్ళారా చూసిన విన్సెంట్ ఫాదర్‌ఫెర్రర్ గొప్ప మానవతావాదిగా పేదరిక నిర్మూలన కోసం తనడైరీలో రాసుకున్నట్టుగా పేదరికం పై యుద్ధం ప్రకటించి ప్రభుత్వం చేయలేని అనేక కార్యక్రమాలను చేసి పేదలగుండెలలో చిరస్థాయిగా స్థానం నిర్మించుకున్న విన్సెంట్ ఫాదర్‌ఫెరర్ వ్యవస్థీకరించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూటరీ రెగ్యులేటరీ యాక్ట్ ( ఎఫ్‌సిఆర్‌ఏ ) రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం సంస్థ నిధులను నిలిపివేసి సేవా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడాన్ని అనంతపురం జిల్లావ్యాప్తంగా పేద వారందరూ ఇబ్బంది పడుతున్నారని కనుక వెంటనే ఎఫ్‌సిఆర్‌ఏ నిధుల మంజూరుకు సహకరించాలని, కూటమి ప్రభుత్వములో కీలక నేతగా ఉన్న రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలని కళ్యాణదుర్గం సమన్వయకర్త వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మాజీ ఎంపీ తలారి రంగయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు ఉమామహేశ్వర నాయుడు రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి వైసీపీనాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆర్‌డిటి సంస్థ కాపాడుకునేందుకు పి4స్కీమును అమలు చేసేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. కళ్యాణదుర్గంలో మోటార్ సైకిల్ ర్యాలీతో ప్రారంభించి జిల్లా రాష్ట్ర రాజధాని అవసరమైతే ఢిల్లీ వీధుల్లో ఆందోళన చేయడానికి పేదల పక్షాన పోరాడటానికి సిద్ధమైనట్లు ప్రకటించారు. ఆర్డిటి అధినేత విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ తన డైరీలో మూడు అద్భుతమైన అంశాలను ప్రస్తావించారని అందులో మొదటిది పేదరికంపై యుద్ధం ప్రకటించినట్లు పేర్కొన్నారు. రెండు అంశంగా ప్రతి పేదవాడు తన గురించి మాట్లాడే సమయం వస్తుందని తెలిపారు అన్నారు. మూడు అంశంగా భారతదేశం స్పెయిన్ దేశానికి కూడా ఆర్థిక సహాయం అందించే రోజు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫెరార్ తాను ప్రకటించినట్లుగానే అనంతపురం జిల్లాలో పేదరికం పై యుద్ధం ప్రకటించి అనేక సేవా కార్యక్రమాలను అమలు చేసి ప్రజల అభిమానాన్ని అందుకున్నారని కళ్యాణదుర్గం ప్రాంతంలో గుడి కట్టి పూజిస్తున్నారు అంటే ఆయన పేద ప్రజలను ఎంతగా ప్రభావితం చేశారో స్పష్టమవుతుందని అన్నారు. ఆర్‌డిటి సంస్థ అనంతపురం జిల్లా పేద ప్రజల గుండె చప్పుడు అని ఆసంస్థను కాపాడుకోలేకపోతే ప్రజా జీవితం దుర్భరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ నిధులు మంజూరు కాకపోతే ఆర్డిటి ఆసుపత్రులు మూతపడే ప్రమాదం ఉందని పేద విద్యార్థులకు అందుతున్న విద్యా పథకాలు వ్యవసాయ రంగానికి సేవలు నిలిచిపోతే రైతాంగ భవిష్యత్తు దుర్భరమవుతుందని ఇలా అనేక కార్యక్రమాలు ఆగిపోతే జిల్లా భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వములో ముఖ్య నేతలుగా ఉన్న రాష్ట్ర నాయకులు ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ నిధులు పునరుద్దించడంలో చిత్తశుద్ధితో కృషి చేయాలని పేర్కొన్నారు. పేదల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ అధినేత జగన్మోహన్ రెడ్డితో కలిసి విధుల సాధనకు ప్రకటించిన కార్యాచరణ మేరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# సర్వ భూపాల సింహ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు..





సర్వభూపాల సింహ వాహనాలలో భక్తులకు దర్శనమిస్తున్న చెన్నకేశవుడు

**ధర్మవరం రూరల్ మే 6 ప్రభాతవార్త**

బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మూడవ రోజు లక్ష్మీ చెన్నకేశవుడు ఉదయం సర్వ భూపాల వాహనము, సాయంత్రం సింహ వాహనం లో ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు కో నే రా చా ర్య లు, మకరందబాబు ,చక్రధర్ లు వేదమంత్రాలు ,మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ తో ఊరేగించారు. ఉదయం ఊరేగింపు వాహనానికి ఉభయ దాతలుగా రంగన్న అచ్చప్ప వారి కుమారులు జూజారు సత్య ప్రభా, సురేష్, రాధా, నీలూరి శ్రీనివాసులు, శ్రీధర్ ,మనీషా, పుట్లూరు కుల్లాయప్ప అండ్ సన్స్, జగ్గా నాగరాజు, హరిణి కుటుంబ సభ్యులు సాయంత్రం సింహ వాహనం కు ఉభయ దాతలుగా అడ్డగిరి గోపాల్, అడ్డగిరి విశ్వనాథ్, కీర్తిశేషులు చుక్కలూరు సోలిగాళ్ళ నాగమ్మ ,ఆంజనేయులు అండ్ సన్స్ , కమ్మ శేషన్న వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ప్రత్యేకమైన వాహనంలో ఆసీనులై పురవీధులు గుండా తిరిగే శ్రీవారిని పట్టణ ప్రజలు దర్శించుకున్నారు